విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 12 అక్టోబర్ 2024 8 పేజీలు

దరఖాస్తులు@3,500

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

- ముగిసిన మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ
- రూ.70 కోట్లకు పైగా ఆదాయం
- 15 లాటరీ, 16 కొత్త షాపులు ఏర్పాటు
- మరోపక్క సిండికేట్ వ్యవహారం

జిల్లాలో నూతన ప్రైవేటు వైన్‌షాపుల దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ సాయంత్రం వరకు అధికారులు మద్యం షాపుల దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం మీద 3500పై చిలుకు దరఖాస్తులు అందినట్లు సమాచారం. దీని వలన ఎక్సైజ్‌శాఖకు 75 కోట్లకు పైగా ఆదాయం చేకూరింది. ఈ నెల 15న జిల్లా కలెక్టర్ సమక్షంలో షాపుల లాటరీ తీయనున్నారు. లాటరీలో షాపులను దక్కించుకున్న వ్యాపారస్తులు 16వ తేది నుంచి కొత్త మద్యం వైన్ షాపులను ప్రారంభించుకోనున్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించింది. అంతేకాక మద్యం ప్రియులు ఆస్వాదించే మద్యం బ్రాండ్‌ల స్థానంలో కొత్త బ్రాండ్‌లు రావడంతో గత ఐదేళ్లలో మద్యం బాబులు ప్రభుత్వం తీరుపట్ల తీవ్ర వ్యతిరేకత అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని క్వాలిటీ మద్యాన్ని అందిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మద్యం షాపులను జీవో ఆర్డినెన్స్ ద్వారా రద్దు చేసి వాటి స్థానంలో ప్రైవేటు వ్యక్తులకు లాటరీ ద్వారా షాపులను కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఈ నెల 2వ తేదీ నుంచి మద్యం షాపుల దరఖాస్తులను ఆహ్వానించారు. మొదటగా 10వ తేదితో దరఖాస్తులు స్వీకరించి 11న లాటరీ తీసి రాష్ట్ర వ్యాప్తంగా 12వ తేదీ నుంచి ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపు కేటాయించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యం షాపులకు ప్రభుత్వం అనుకున్న విధంగా దరఖాస్తులు రాకపోవడంతో మరో రెండు రోజులు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించేందుకు తేదీని పొడిగించారు. శుక్రవారం సాయంత్రంతో పొడిగించిన సమయం కూడా పూర్తి కావడంతో జిల్లాలో 171 మద్యం షాపులకు అందిన సమాచారం మేరకు 3500 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది. దీని ప్రకారం ఒక్క ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వానికి 70 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.

వాన..వాన

- పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం
- చల్లబడ్డ వాతావరణం
- ఊపిరి పీల్చుకున్న ప్రజలు
- మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం

ఎండల తీవ్రతతో ఉక్కపోతతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సేద తీరారు. వాతావరణంలో మార్పులు, అల్పపీడన ప్రభావంతో ప్రకాశం జిల్లాలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తుండగా పలుచోట్ల వాతావరణం చల్లబడి చలిగాలులు, తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. కొద్ది రోజుల నుంచి జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది.

2 లో

- విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన బాధితుల కోసం సేకరించిన రూ.8,81,748ల చెక్కును శుక్రవారం మంగళగిరిలో మంత్రి నారా లోకేష్‌కు అందజేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు.

- విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు

పొగాకు నారు ధరకు రెక్కలు

- సాగులో 250 హెక్టార్లు
- నారు మూట ధర రూ.2,500
- వర్షంతో నారు ధర పెరిగే అవకాశం
- నారు కోసం ఎగబడుతున్న పశ్చిమ ప్రాంత రైతులు

2లో

- విశాలాంధ్ర, కొండపి :

నామినేటేడ్ పదవుల కోసం
నిరీక్షణ

- రెండో జాబితాపై కూటమి ప్రభుత్వం తీవ్ర కసరత్తు
- సలగలకు కీలక పదవి కేటాయించే అవకాశం
- ప్రతిపక్షంలో కష్టపడిన వారికే ఛాన్స్
- ఆశగా ఎదురుచూస్తున్న ఆశావాహులు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :

రాష్ట్రంలో మూడు పార్టీల కలయికతో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం నాలుగో నెల పాలన కొనసాగిస్తున్న నామినేటేడ్ పదవుల కోసం ఆశావాహులు ప్రతి రోజు ఎదురు చూడక తప్పటం లేదు.కూటమి ప్రభుత్వం విజయడంకా మోగించడంతో విజయానికి కృషి చేసిన నాయకులంతా నామినేటెడ్ పదవుల కోసం ఆరాటపడుతున్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి కావడంపై కూడా రాష్ట్రంలో కూటమినేతలు సంబరాలు చేసుకున్నారు. గత నెల 24న నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తూ తొలి జాబితాను ప్రకటించారు. తొలి జాబితాలో చైర్మన్లతో పాటు పలు కీలక పదవులను ప్రభుత్వం ప్రకటించింది. అయితే రెండో జాబితాలో డైరెక్టర్లు జిల్లా స్థాయి పదవులు పందేరం ఉంటుందని వాటిలో స్థానం కోసం నేతలు ఆరాటపడుతున్నారు.

- జిల్లాలో నామినేటెడ్ పదవుల కోసం నాయకులు అధినేతలను నిత్యం ప్రసన్నం చేసుకుంటూనే ఉన్నారు. రాష్ట్ర స్థాయి పదవుల కోసం కొంతమంది ఆశగా ఎదురు చూస్తుండగా మరికొంతమంది జిల్లా కీలక పదవుల కోసం నిరీక్షిస్తున్నారు. దసరా పండుగ వచ్చేసిన ఇంకా రెండో జాబితా రాలేదని ఇంకెప్పుడూ ప్రకటిస్తారో అని లెక్కలేసుకుంటున్నారు. దసరా తరువాతైనా తమకు అదృష్టం దక్కేనా అని ఆలోచనలో మునిగితేలుతున్నారు.

- ప్రధానంగా జిల్లాలో గత ఎన్నికల్లో పార్లమెంట్ సీటు ఆశించి భంగపడ్డ సలగల రాజశేఖర్‌బాబు కీలక పదవి ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యే నుంచి సమాచారం కూడా అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి జిల్లాను టీడీపీకి క్లీన్ స్వీప్ చేయటం సలగలకు కలిసోచ్చే అంశం. వివాదరహితుడిగా అందరితో సుపరిచితంగా ఉన్న సలగలకు కూటమి ప్రభుత్వం నామినేటేడ్ లిస్ట్‌లో పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. మరోవైపు చీరాల నుంచి మాజీమంత్రి పాలేటు రామారావు పదవి ఆశీస్తున్నారు. అద్దంకి నుంచి మాజీ ఎమ్మెల్యే చెంచు గెరటయ్యకు లేదా అతని కుమారుడు చైతన్యకు పదవి ఆశిస్తున్నారు. జనసేనా పార్టీ నుంచి బాపట్ల ఇంచార్జీగా ఉన్న నామన శ్రీమన్నారాయణకు

మిగతా 2 లో...

రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు : మహర్నవమి, విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించి నందుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా మనం ఈ పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చెడుపైన విజయంగా విజయదశమి పండగ అని, జగజ్జనని ఆశీస్సులు మీకు మీ కుటుంబాలకు ఉండాలని ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికీ శుభం కలిగేలా జగన్మాత ఆశీస్సులు ఉండాలని, మీరు చేపట్టిన ప్రతి పని విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే ముత్తుముల దంపతుల పూజలు

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి మరియు వారి సతీమణి శ్రీమతి పుష్పలీలకి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దంపతులను పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు కర్నూల్ రోడ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు దేవి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదో రోజు మారెళ్ళ వివేకానంద- సుబ్బమ్మ కొమ్మి రమణయ్య- రాజేశ్వరి. మారెళ్ళ రాజేశ్వరి ఆధ్వర్యంలో వేద పండితులచే విశేష పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో కార్యక్రమంలో ధర్మకర్తలు పేల ప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) ప్రమీల. బ్రహ్మానందం చిలకమ్మా దంపతులు తోపాటు భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గాదేవికి తొమ్మిదో రోజు మహిషాసుర మర్దనీ దేవి అలంకారంతో అలంకరించారు.

లలితా దేవిగా అమ్మవారి దర్శనం

విశాలాంధ్ర-తాళ్లూరు : దసరా నవరాత్రి ఉత్సవాలు మండలంలో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయంలో శుక్రవారం లలితా దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. తాళ్లూరు, తూర్పు గంగవరం, తాళ్లూరు శివాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తున్నారు.

వాన..వాన

- పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం
- చల్లబడ్డ వాతావరణం
- ఊపిరి పీల్చుకున్న ప్రజలు
- మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎండల తీవ్రతతో ఉక్కపోతతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు గత రెండు రోజులగా వాతావరణంలో మార్పులు వచ్చాయి. అల్పపీడన ప్రభావంతో ప్రకాశం జిల్లాలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తుండగా పలుచోట్ల వాతావరణం చల్లబడి చలుగాలులు, తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. గత పది రోజుల నుంచి జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. దీంతో ఈ కాలంలో కూడా ఈ ఎండ తీవ్రత ఏంటి, పగటిపూట నమోదవుతున్న ఉష్ణోగ్రతను చూసి భయపడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా జిల్లాలో చిరుజల్లులు ఓ మోస్తరు నుంచి భారీ వర్షం నమోదైంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో గురువారం రాత్రి నుంచి ఒంగోలులో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం నమోదైంది. దీంతో చిరు వ్యాపారస్తులకు రోజువారి పనిచేసుకునేవారికి కొంత ఇబ్బందికి గురైనప్పటికీ ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. జిల్లాలోని 36 మండలాల్లో కాస్తో కూస్తో వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఒంగోలులో 45.42 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా కంభంలో 2.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మొత్తం మీద చూస్తే గురువారం 18.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మరో రెండు రోజులు వర్షాలతో పాటు ఈదురుగాలులతో ఓ మోస్తరు నుంచి భారీ వర్షంతో పాటు ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

జిల్లాలో 698.2 మి.మీ వర్షపాతం నమోదు

జిల్లాలో గురువారం 698.2 మి.మీలు, సరాసరి 18.4 మి.మీలు వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 38 మండలాలకు గాను 37 మండలాలో వర్షపాతం నమోదు అయినది. అందులో అత్యధికంగా ఒంగోలులో 45.2 మి.మీలు అత్యల్పంగా కంభంలో 2.4 మి.మీలు చొప్పున నమోదు అయినది. అందులో పుల్లల చెరువులో 41.8 మి.మీలు, ఎన్ . జి. పాడు 40.4, తాళ్లూరు 38.2, మర్రిపూడి 37.2, టంగుటూరు 36.4, దొనకొండ 31.0, కనిగిరి 30.6, యర్రగొండ పాలెం 28.0, ఎస్. ఎన్ పాడు 26.6, త్రిపురాంతకం 25.2, మార్కాపురం 24.6, కె. కె మిట్ల 24.2, హెచ్‌ఎం పాడు 24.0, చీమకుర్తి 22.4, ముండ్లమూరు, తర్లు పాడులలో 20.2, చొప్పున, మద్దిపాడు 18.0 పెద్దార వీడు 16.8, ఎస్ కొండ 16.0, దోర్నాల 14.8, పొదిలి 14.6, కొత్త పట్నం, గిద్దలూరులలో 12.6, రాచర్లలో 11.2, జరుగుమల్లిలో 9.6, బేస్త వారి పేట 8.4, కొమరోలు 7.2, పామూరు 7.0, కురిచేడు 6.4, అర్ధవీడు 5.6, పొన్నలూరు 5.2, ఎస్ పురం 4.2, దర్శి 3.8, కొండేపి 3.2, వెలిగండ్ల లో 2.4 మి.మీలు నమోదు అయినది.

పొగాకు నారు ధరకు రెక్కలు

- సాగులో 250 హెక్టార్లు
- నారు మూట ధర రూ.2,500
- వర్షంతో ధరలు పెరిగే అవకాశం
- నారు కోసం ఎగబడుతున్న పశ్చిమ ప్రాంత రైతులు

విశాలాంధ్ర-కొండపి : కొండపి నియోజకవర్గంలో కొండపి టంగుటూరు మండలాల్లో పొగాకు వేలం కేంద్రాలు రెండు ఉన్నాయి. రెండు వేలం కేంద్రాల పరిధిలో ప్రతి ఏటా ఏడు వేల మందికి పైగా రైతులు పొగాకు పంట సాగు చేస్తారు. రైతులకి అవసరమైన పొగనారు సైతం రెండు వేలం కేంద్రాల పరిధిలో రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం సైతం 200 హెక్టార్లకు పైగా పొగనారు సాగు చేశారు. ఎకరా పొగనారు సాగుకి రెండు నుండి మూడులక్షలు పైగా ఖర్చు అవుతున్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం కొంతమంది రైతులు తాము సాగు చేసిన పొగనారు దొడ్లలో నారు పీకుళ్ళు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పొగనారు మూట ధర 2500 వరకు జరుగుతుంది. ఎకరం దొడ్డి నుండి 100 నుండి300 మూటలకు వరకు నారు దిగుబడి వచ్చే అవకాశం ఉంది అని రైతులు తెలిపారు. మూట నారు దిగుబడికి 1500 వరకు ఖర్చు అవుతుందని అంతకు పైన ధర ఉంటే పొగనారు మడులు సాగు చేసిన రైతులకు మిగులుదల వస్తుందని కొంతమంది రైతులు తెలిపారు. కాగా పశ్చిమ ప్రాంతంలోని దర్శి పొదిలి కనిగిరి మండలాల నుండి పొగాకు సాగు చేసే రైతులు కొండపి ప్రాంతానికి వచ్చి నారు కొనుగోలు చేస్తున్నారు.

'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ను పరిచయం చేసిన టీకేఎం

విశాలాంధ్ర-ఒంగోలు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) శనివారం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది, ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఎ) ప్యాకేజ్‌లు ఉన్నాయి. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు మరియు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈసందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉంది. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందింది. పెరుగుతున్న డిమాండ్ మరియు సానుకూల ఆదరణ మా ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి మమ్మల్ని ప్రోత్సహించాయి. ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో, మేము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, 31 అక్టోబర్ 2024 వరకు భారతదేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోందని తెలిపారు.

నిరీక్షణ

(మొదటిపేజీ తరువాయి)

జనసేన కోటాలో కీలక పదవి ఇచ్చేందుకు ఇప్పటికే జనసేన అధినేత నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వీరితో పాటు పలువురు ఆశావాహులు ప్రదక్షిణలు చేస్తున్నారు.

- మొత్తం పదవుల్లో 60 శాతం టీడీపీ, 30 శాతం జనసేన, 10 శాతం బీజేపీ నేతలకు ఇచ్చేటట్టు మూడు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజక వర్గ స్థాయి పదవుల్లో కూడా ఇదే సూత్రాన్ని అమలు చేయనున్నారు. పార్టీ క్యాడర్‌లో పార్టీకి పనిచేసిన విధానం, గత ప్రభుత్వంలో వైసీపీని వ్యతిరేకించి, పార్టీకి కట్టుబడి, పార్టీ కోసం ప్రజల కోసం నిలబడిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా సామాజికవర్గం, మతం, ప్రాంతాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవులు, టీడీడీ బోర్డు మెంబర్లు, డైరెక్టర్లు, సొసైటీలు తదితర పదవులు ఉంటాయి. నియోజకవర్గానికి ఎలా లేదన్నా సుమారు 200లకు పైనే నామినేటెడ్ పదవులు ఉంటాయి. జిల్లాలో సుమారు 1200 మందికి పదవులు వచ్చే అవకాశం ఉంది. పదవుల్లో పార్టీల పరంగా, సామాజికవర్గాలు, పనితీరు, మహిళలు, యువత, దివ్యాంగ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది.

మాకు పదవులు ఎప్పుడొస్తాయో.. ఎప్పుడిస్తారోనంటూ నాయకులు ఎదురుచూపులు చూస్తున్నారు మూడు పార్టీలు కలిసి ఉండడంతో ఎవరికి ఏ పదవి దక్కుతుందోననే అంచనాల్లో ఉన్నారు. దసరా పండగ ముగిసిన తరువాతనైనా నామినేటెడ్ పదవులు రెండో జాబితా విడుదల చేస్తారని భావిస్తున్నారు. వాటిలో తప్పక తమకు అవకాశం కల్పించాలని పలువురు పార్టీ ప్రధాన కార్యాలయాల చుట్టూ రోజు ప్రదక్షిణలు చేస్తున్నారు.

కొండేపిలో పోస్టల్ వారోత్సవాలు

విశాలాంధ్ర-కొండపి : పోస్టల్ శాఖలో ఉన్న పొదుపు పథకాల గురించి కొండేపిలో శుక్రవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఇంటింటికి పొదుపు ఎంత అవసరమో వివరిస్తూ పోస్టల్ శాఖలో ఉన్న పొదుపు పథకాలను ప్రజలదగ్గరకు చేరేవేసాలా పోస్టల్ శాఖ చేపట్టిన చర్యలు గురించి బ్యానర్ రూపంలో వివరించారు. చీటీ పాటలు మరియు అగ్రిగోల్డ్ లాంటి ప్రయివేట్ సమస్థలలో పొదుపు చేసి ప్రజలు ఎంత నష్టపోయారో తెలుసుకొని పోస్టల్ శాఖలో పొదుపు చేసి లాభాలు గడించాలని ఖాతాదారులను కోరారు. సౌత్ సబ్ డివిజనల్ అధికారి రవికుమార్‌రెడ్డి పోస్టల్ శాఖ సిబ్బంది ప్రజలను చైతన్య పరచి పోస్టుల్లో పొదుపు చేయించాలని సిబ్బందికి సూచించారు. కొండేపి సబ్ పోస్ట్ మాస్టర్ అశోక్ కుమార్‌రెడ్డితో పాటు జిడియస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్దినిగా అమ్మవారు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు మహర్నవమి సందర్భముగా అమ్మవారు శక్తి స్వరూపిణి శ్రీ మహిషాసుర మర్దనే దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. యధావిధిగా అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చినటువంటి భక్తులందరికీ కూడా తీర్థ ప్రసాద పంపిణీ జరిగినది.

పల్లె పండుగకు సమగ్ర సమాచారంతో రావాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో ఆర్ జనార్దన్ కోరారు. వచ్చే సోమవారం నుంచి అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టే ఈ కార్యక్రమానికి అధికారులంతా తమ నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మండలంలో అన్ని గ్రామాలలో మూడు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, మండల పరిషత్తు ఏవో పి కల్పన, ఉపాధి ఏపీవో కే నాగరాజు పాల్గొన్నారు.

గొర్రెల దొంగల అరెస్టు - నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు దర్శి సీఐ వై రామారావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం గొర్రెల అపహరణ కేసుల్లో భాగంగా ముద్దాయిలను పులిపాడు వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముండ్లమూరు, దర్శి, బేస్తవారిపేట, నాగులుప్పలపాడు, మండలాల పరిధిలోని పలు గ్రామాలలో గొర్రెల దొంగతనాల కేసులో వీరి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించిన పోలీసులు, దర్శి డీఎస్పీ బి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, దర్శి సీఐ వై రామారావు స్వీయ నియంత్రణలో, ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు, దర్శి ఎస్ఐ ఎం మురళిలు సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. కేసు విచారణలో భాగంగా ఆయా ప్రాంతాలలో గొర్రెల అపహరణ కేసులో నిందితులైన పెనుగొండ కుళాయప్ప, గోవిందపల్లి గ్రామం, సిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా, ఎరుకలి చిన్న ఆంజనేయులు, మెట్టుపల్లి గ్రామం, అవుకు మండలం, నంద్యాల జిల్లా, దేవరకొండ రమేష్, బనగానపల్లి గ్రామం, బనగానపల్లి మండలం, నంద్యాల జిల్లా, అనువారిని సాంకేతిక సహాయంతో గుర్తించడం జరిగింది. వారి ముగ్గురిని పులిపాడు వద్ద అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిఐవై రామారావు మాట్లాడుతూ గ్రామాల ప్రజలు మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో ప్రజలు మూగజీవాల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా కాపలాగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల తిరుగుతున్నట్లయితే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కేసులో ముద్దాయిలను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు, దర్శి ఎస్ఐ ఎం మురళి, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

నేడు నెమలిగుండ్ల రంగస్వామి కల్యాణం

విశాలాంధ్ర-రాచర్ల : జె.పుల్లలచెరువు పైభాగంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో నెమలిగుండ్ల రంగస్వామి కళ్యాణం ప్రతి నెలలో రెండవ శనివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కళ్యాణం సందర్భంగా చుట్టుపక్క జిల్లాలు గ్రామాలు రాష్ట్రాలలో ఉండే భక్తులు కూడా వస్తారని నెమలిగుండ్ల రంగస్వామి ఈవో రమేష్ తెలిపారు. రంగస్వామి గుండంలో మునిగి స్వామివారి దర్శనం చేసుకుంటే మహా పుణ్యం లభిస్తుందని భక్తులు వేలాది మంది గుండంలో మునిగి దర్శనం చేసుకుంటారు. కళ్యాణంలో పాల్గొనే భక్తులకు వేమారెడ్డి అన్న సత్రం కాశినాయన అన్నసత్రం యాదవ సేవా సంఘం బలిజ సేవా సంఘం వారు ఉచితంగా భోజన సౌకర్యం ప్రతి శనివారం వేలాదిమంది భక్తులకు భోజనం ఏర్పాటు చేస్తారు.

స్వచ్ఛత హి సేవలో పోలీసులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వచ్ఛతాహి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై వై.నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం శ్రమదానం కార్యక్రమంలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంట్లో చెత్తను రోడ్లపై వేయకుండా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, పోలీసులు మరియా బాబు, పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరాజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా, దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని దారపనేని అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపాల్లో మొదటిది దుర్గా రూపమని, భవ బంధాలతో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి, మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వాత్ర విజయం ప్రాప్తిస్తుందని అందుకే దసరా పండుగను విజయదశమి గా పిలుస్తారని దారపనేని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారిని పూజించి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

ఎస్సైని కలిసిన జబర్దస్త్ టీం

విశాలాంధ్ర-వెలిగండ్ల : శుక్రవారం మండలంలోని వెలిగండ్లలో జబర్దస్త్ టీం ఎస్ఐ మధుసూదన్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో ఆయనకి పుష్పగుచ్చం, మెమెంటో అందజేసి కొంచెంసేపు ముచ్చటించారు. వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో అనువైన ప్రాంతాలలో సినీ గట్టింగ్ చేస్తున్నామని అందులో భాగంగా వెలిగండ్లకు రావడం జరిగిందని ప్రముఖ ఆలయాలు సందర్శన ప్రాంతాలను ఎంపిక చేసి మూవీ గట్టింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, జబర్దస్త్ టీం ఉన్నారు.

భద్రకాళి దేవి అలంకారం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని మొట్ల మల్లికార్జునపురం వద్ద ఉన్న ఆలయ వద్ద దేవీ నవరాత్రుల భాగంగా తొమ్మిదవ రోజు భద్రకాళి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచారు. దేవీ శరణనవరాత్రుల్లో భాగంగా భద్రకాళి దేవిగా అలంకరణలో శ్రీ భ్రమరాంబికా దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి అశ్విని కుమార్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి, కుంకుమార్చన రుద్రాభిషేకం, మొదలగు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని గ్రామాలలో దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు నేరాలకు పాల్పడినా ప్రజలకు ఇబ్బందులు కలిగించినా ఎంతటి వారి పైన అయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జి కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రిమినల్ యాక్టివిటీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని చట్టానికి ఎవరైనా ఒక్కరేఅని అందరూ కలిసిమెలిసి దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ వేళలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ గమ్యస్థానాలకు చేరుకోవాలని అలాకాకుండా ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడి అనవసరంగా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కుటుంబ సభ్యులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్ల గూడూరు అంగన్వాడి కేంద్రంలో స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ గొల్ల పద్మజ మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు అన్నారు. సరోజినీ నాయుడు, సావిత్రీబాయి పూలే లాంటి వారిని ఆదర్శంగా బాలికలు తీసుకోవాలన్నారు. దేశ జనాభాలో స్త్రీలు లేదా బాలికలు సగం మంది ఉంటున్నారు. వీరిని సాంఘికంగా, ఆర్థికంగా లైంగిక వివక్షతతో అడుగడుగునా అణచి వేయబడుతున్నారన్నారు. స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ 18 సంవత్స రములో లోపు బాలికలు చదువుకోవాలని వారిని పనికి పంపించకూడదనీ, బాల్య వివాహాలు నిర్వహించ రాదన్నారు. ఒకవేళ ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తుంటే వెంటనే 1098,112,100, టోల్ ఫ్రీ నంబర్లకు లేక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. సంస్థ సభ్యులు, వెల్ఫేర్ అసిస్టెంట్ పి.మస్తాన్ రావు, బాలికలు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా 10 రోజులపాటు దసరా పండుగను ప్రజలు జరుపుకొంటారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు 9 రాత్రులు జగన్మాత దుర్గాదేవి మహిషాసురునిపై యుద్ధం చేసి అష్టమినాడు వధించి విజయం పొందిన సందర్భంగా 10వ రోజు ప్రజలు సంతోషంతో విజయదశమి పండుగ జరుపుకుంటారు. ఇదే రోజున శ్రీరాముడు రావణునిపై విజయం సాధించిన దానికి మరియు పాండవులు వనవాసాన్ని దిగ్విజయంగా పూర్తిచేసి జమ్మి చెట్టుపై పెట్టిన ఆయుధాలను తిరిగి తీసుకొనేదానికి ప్రతీకగాను ప్రజలు విజయదశమి పండుగ జరుపుకుంటారు. జిల్లా ప్రజలందరూ శ్రీ దుర్గామాతను పూజించి, అమ్మవారి ఆశీస్సులుపొంది, మంచిగా జీవించుచూ సుఖ - శాంతులు, విజయాలు పొందాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : దసరా పండుగ సందర్భంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి పండుగ మనలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా ప్రధాన సందేశమని అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఎమ్మెల్యే ముత్తుములకు విందు ఆహ్వానం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఇస్లాం పేటలోని ఆల్ హాజ్ సయ్యద్ మహబూబ్ సుభాని దర్గా షరీఫ్ వారి గ్రంథం ఉరుసు ఈ నెల 14వ తేదీన సోమవారం ముత్తుముల వారి అభిమాని భాష(బిన్నీ)గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని కలిసి తన ఇంటికి దర్గా ఉరుసు సందర్భంగా మాజీ సర్పంచ్ ఖాదర్, ఖాజా వార్డ్ నెంబర్ సుభాని పలువురు ముత్తుముల అభిమానులు మర్యాదపూర్వకంగా విందుకు ఆహ్వానించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - ఘంటసాల : గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ కాలనీల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైఎస్సార్సీపీ సేవాదళ్ మండల అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు అన్నారు. ఘంటసాల పెద్దగూడెం శ్రీరామాలయం ప్రాంగణంలో అవనిగడ్డకు చెందిన ఫోకస్ కంటి హాస్పిటల్ ఎండీ కె. కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. నేత్ర వైద్య నిపుణులు గుర్రం నాగరాజు 120 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత మందులను అందించగా 20 మందికి కళ్లజోళ్లు, 15 మందికి కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని గాడిలో పెడదాం

విశాలాంధ్ర-కొండపి : దసరా సెలవులు అనంతరం గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యాన్ని గాడిలో పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎంపీడీవో బి రామాంజనేయులు శుక్రవారం తెలిపారు. ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ కార్యదర్శుల మార్పులు చేర్పులు ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తవుతుందని, దసరా తరువాత అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో దుర్భర స్థితిలో ఉన్న పారిశుధ్యాన్ని గాడిలో పెడతారని మండల ప్రజలు గంపెడు ఆశతో ఉన్నారు.

ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జగన్మాత వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. శుక్రవారం మండలంలోని గొట్లమిండ్లు సమీపంలోని శ్రీ కోటా సత్యమాంబ దేవి ఆలయంలో సత్యమ్మ తల్లి శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వాసవీ మాత మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కా కుమార్, ఉపాధ్యక్షులు గర్రె రంగయ్య, కోశాధికారి సత్యం, యువజన సంఘం అధ్యక్షులు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రకాష్ నారాయణను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జయప్రకాష్ నారాయణ జయంతిని పురస్కరించుకొని వెంకటేశ్వర కాంప్లెక్స్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ నాయకుడు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ స్వతంత్ర సమరయోధుడు మాత్రమే కాక గొప్ప సామాజిక సేవా కార్యకర్త అన్నారు. ప్రతి వ్యక్తి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మధ్యప్రదేశ్ లోని చంబల్ లోయలో కరుడుగట్టిన బందిపోటు దొంగలలో పరివర్తన తీసుకువచ్చి జనజీవన స్రవంతిలో కలిపారని, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ పాలనను వ్యతిరేకించి అత్యవసర సమ యంలో జైలు జీవితం గడుపుతూ జాతీయ వాదులందర్నీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి జనతాపార్టీ స్థాపించి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించిన ధీశాలి అని కొనియాడారు. జయప్రకాష్ నారాయణ దేశభక్తి, సేవాతత్పరత, త్యాగశీలత నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, పివి. ఫణికుమార్, కొండా ప్రసాద్, ఎల్ఐసి శర్మ, జయప్రసాద్, విన్నకోట సుబ్బారావు, జి.ఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తమ్ము సుబ్రహ్మణ్యంకు పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద కోలుకుంటున్న తమ్ము సుబ్రహ్మణ్యంను యువనేత గ్రామీణ వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన వెంట జనసేన పార్టీ అవనిగడ్డ మండల ప్రధానకార్యదర్శి మండలి శివప్రసాద్, నాయ కులు చెన్ను గాంధీ, భోగాది నాగమల్లేశ్వరరావు శివాజీ పాల్గొన్నారు. పులిగడ్డ పల్లెపాలెంలో శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని మండలి వెంకట్రామ్ దర్శిం చుకున్నారు.

14న పల్లె పండుగ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం లో ఈనెల 14న పల్లెపండుగ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీఓ సీహెచ్ చిన్న రాట్నాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు శంకుస్థాపన కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు

విశాలాంధ్ర - గుడివాడ : జిల్లాలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు గుడివాడలో మహిళలు అధిక సంఖ్యాలు పార్టీలోకి రావడం శుభశుచకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ అధ్వర్యంలో సేవాలో తనకు తానే సాటి అనే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన బోనం గోపిక నేతృత్వంలో 50మంది 19వ వార్డుకు చెందిన మహిళలకు బీజేపీ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడలో బీజేపీ త్వరలో జరగ బోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ వార్డుల్లో పోటి చేస్తుందన్నారు. ప్రతేక ంగా నేటి నుండి పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు నిర్వహించి యువత, మహిళకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ సురే గాంధీ, నాయకులు సురేంద్ర బాబు, దొండపాటి శివాజీ, మకాని జనార్ధన్, గుమ్మడి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోట ముత్యాలమ్మకు రూ.57,500 విరాళం

విశాలాంధ్ర - ఘంటసాల: కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఘంటసాల, దేవరకోట గ్రామాల ఇలవేల్పు శ్రీ కోట ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న భక్తుడు రూ.57, 500ల విరాళం అందించారు. ఘంటసాల-దేవరకోట గ్రామ శివార్లలోని శ్రీకోట ముత్యాలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి ఘంటసాలపాలెం గ్రామానికి చెందిన వేమూరి దుర్గా శివప్రసాద్ (శివయ్య) కుమారుడు నాగ భరత్ రూ.57,500 విరాళాన్ని ఆలయ ట్రస్టీ వేమూరి ప్రవీణ్కు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధికి సహకరించిన దాత నాగ భరత్కు ట్రస్టీ ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా నాగ భరత్ కుటుంబ సభ్యులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

జీవిత బీమాపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర- కూచిపూడి : తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవిత బీమా పథకాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూచిపూడి సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్‌మాస్టర్ అనిల్ పర్యవేక్షణలో పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగా హన కల్పించారు.

టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రారంభించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు :

ఏపీ స్టేట్ టేబుల్ టెన్నిస్ రెంకింగ్ టోర్నమెంట్ 2024 ఒంగోలు మినీ స్టేడియంలో శనివారం ఘనంగాప్రారంభమయ్యాయి. ప్రకాశం డిస్టిక్ ప్రెసిడెంట్ పి ప్రియా (ఎడిటిటిఎ) ఆధ్వర్యంలో ఈనెల 11,12,13,న జరిగే ఆటల పోటీలను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విచ్చేసి క్రీడాకారులు ఉత్సాహంగా ప్రతిభను చూపించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఎపిటిటిఎ జనరల్ సెక్రెటరీ పి.విశ్వనాధరావు మాట్లాడుతూ ఒంగోలు లో నిర్వహిస్తున్న టేబుక్ టెన్నిస్ 11,12,13, మూడు రోజులు జరిగే పోటీలలో 360మంది ప్లేయర్స్ పాల్గొంటారన్నారు. ఈగేమ్ నందు వివిధ కేటగిరిల్లో పోటి పడతారు వీరిలో కొందరు క్వాలిపై అవుతారని, వారిని స్టేట్ టీమ్ కు రిప్రజంట్ చేస్తారని అన్నారు.ఎపిటిటిఎ చైర్మన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ టోర్నమెంట్ ప్రకాశం జిల్లా చుట్టు ప్రక్కల ప్లేయర్స్ గా రాణించాలి అనే వారికీ ఈ గేంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఎడిటిటిఎ ప్రెసిడెంట్, ఏజె సొల్యూషన్స్ ప్రియా మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఒంగోలు లో నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు ముందుగా ఎంతో బిజీ కార్యక్రమాలు ఉన్నప్పటికీ ముఖ్య అతిధులుగా విచ్చేసిన యం యల్ఏకి ధన్యవాదములు తెలిపారు. టేబుల్ టెన్నిస్ ప్రారంభ కార్యక్రమం కు విచ్చేసిన టి టీ కోచ్ లకు అఫీషియల్స్ కు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఎస్‌డిఓ రాజ రాజేశ్వరి, కార్పొరేటర్ వేమూరి మాల్యాద్రి, బండారు సత్యం, ఉపాధ్యక్షులు ఎండి హాజీరా భేగం, బండారు సెక్రెటరీ రవి బాబు, జలీల్ ఇ సీ మెంబర్, రామారావు, నరహరి, జైబీమ్ కిరణ్,వలి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో చైన్‌స్నాచింగ్ కలకలం

బంగారు గొలుసు అపహరణ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరులో ఓ వృద్ధురాలిని అడ్రస్ అడుగుతూ ఆదమరిపించి ఆమె మెడలోని బంగారు గొలుసును దొంగలు లాక్కొని వెళ్లిపోయారు. చైన్ స్నాచింగ్ టంగుటూరు పోలీస్ స్టేషన్కు కోతవీడు దూరంలోనే జరగటంతో కలకలం రేగింది. స్థానిక ఎస్సై వి నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన పమిడి రంగమ్మ అనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న పోలేరమ్మ గుడికి వెళ్లి తిరిగి తన ఇంటికి వెళుతూ ఉంది. ఈ క్రమంలో విష్ణాలయం దాటినా తరువాత కొద్ది దూరం వెళ్లగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమెను ఇక్కడ పోలీసులు అద్దెకు ఉంటున్నారు వారి అడ్రస్ ఎక్కడ అని అడిగారు. వారి అడ్రస్ ను ఆమె వారికి తెలియజేస్తూ ఉండగా ఆమె మెడలోని బంగారు చైన్ తెంపుకొని ఉన్నపాటున ఉడాయించారు.

దీనిపై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. చైన్ స్నాచింగ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్యా పర్యవేక్షణలో ఎస్సై వి నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో చైన్స్ నేచర్లను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

మహిషాసుర మర్దినిగా అమ్మవారు

విశాలాంధ్ర - బల్లికురవ : శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరిన ఈ తరుణంలో గ్రామాలలోని అమ్మవారి ఆలయాల్లో ఉత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారిని మహిషాసుర మర్దిని రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు.మండలంలోని నక్కబొక్కల పాడు పరిధిలోని ఈర్ల గంగమ్మ ఆలయం,పోలేరమ్మ తల్లి ఆలయం, గొర్రెపాడు అంకమ్మ తల్లి ఆలయం,బల్లికురవ పోలేరమ్మ తల్లికి విశేష అలంకరణ చేశారు.సాయంత్రం వేళ కోలాటం,బృందావన భజనలతో పాటు,అమ్మవారికి ప్రీతిపాత్రమైన వంటకాలను నైవేద్యాలు సమర్పించారు. వేడుకల్లో భాగంగా స్థానిక గ్రానైట్ క్వారీలు,గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద ఆయుధ పూజ కార్యక్రమం ప్రత్యేక అలంకరణగా నిలిచింది.

బాలికా సంరక్షణతో ఆరోగ్యవంతమైన సమాజం

- రెడ్‌క్రాస్ మండల చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు

విశాలాంధ్ర - కర్లపాలెం : సమ సమాజ స్థాపనకు బాలిక విద్య తోడ్పడుతుందని కర్లపాలెం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కర్లపాలెంలో స్థానిక లంకలో పై ఉన్న గిరిజన బాలికలకు నోటు పుస్తకాలు ఆహార పదార్థాలు అందించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేయాలన్నారు. మంద పాటి పరమానంద కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడానికి అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నోటుపుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు, రొట్టెలు అందించారు.

ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలి

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : దసరా పండుగను పురస్కరించుకొని మండల ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, మండల ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తల కు అభిమానులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక దసరా అని చెప్పారు.అలానే దుర్గ మాత ఆశీస్సులతో శుభాలు కలగాలని అన్నింట విజయాలు సిద్ధించాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దసరా పండుగను పురస్కరించుకొని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక దసరా అని చెప్పారు. అలానే దుర్గ మాత ఆశీస్సులతో శుభాలు కలగాలని అన్నింట విజయాలు సిద్ధించాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

ప్రజలకు దుర్గమాత ఆశీస్సులు ఉండాలి

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : దసరా పండుగను పురస్కరించుకొని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజలకు,మండల ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక దసరా అని చెప్పారు. దుర్గ మాత ఆశీస్సులతో శుభాలు కలగాలని అన్నింట విజయాలు సిద్ధించాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో అమ్మవారు గురువారం భక్తులకు దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించు కున్నారు. అమ్మవారికి నైవేద్యా లు సమర్పించారు. ఉభయ దాతలు అందించిన ప్రసా దాలను భక్తులకు దేవస్థానం పాలకమండలి పంచి పెట్టింది. దసరా సందర్భంగా దేవాలయాలన్నీ విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్నాయి.

ముగిసిన పొగాకు వేలం

విశాలాంధ్ర-కొండపి : స్థానిక కొండపి పొగాకు వేలం కేంద్రంలో 2023-24 పంటకాలానికి సంబంధించి పొగాకు వేలం ముగిసినట్లు వేలంకేంద్రం అధికారి జి సునీల్ కుమార్ శుక్రవారం తెలిపారు. 3982 మంది రైతులు అన్ని రకాల పొగాకు సంబంధించి 17.29 మిలియన్ కేజీల పొగాకును వేల కేంద్రంలో అమ్ముకున్నట్లు ఆయన తెలిపారు. 154 రోజులు పొగాకు కొనుగోలు ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. పొగాకు వేలం ప్రక్రియ సజావుగా సాగటానికి సహకరించిన రైతులు అధికారులు పొగాకు కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

కొనసాగిన వీణా అవార్డు నాటకోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : కళల కాణాచి, తెనాలి, వేద గంగోత్రి ఫౌండేషన్, విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీణా అవార్డు నాటకోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. స్టార్ బ్రదర్స్ వరంగల్లు వారి చాంద్ సూరజ్ సమకాలీన సాంఘిక పద్య నాటకం దేవరాజు రవీంద్ర దర్శకత్వంలో కనువిందుగ ప్రజాచైతన్య హితంగా ప్రదర్శించారు. అభినయ ఆర్ట్స్, గుంటూరు వారిచే "ఇది అతని సంతకం" నాటిక యన్.రవీంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించారు. లలిత కళా సమితి శ్రీకాకుళం వారి "మతమా మానవత్వమా" నాటిక యల్.రామలింగ స్వామి దర్శకత్వంలో ప్రదర్శించారు. యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారిచే వద్దాది సత్యన్నారాయణ దర్శకత్వంలో "నా శత్రువు" నాటిక రసవత్తరంగా ప్రదర్శించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సాయిమాధవ్ బుఱ్ఱా, గోపరాజు విజయ్, చెరుకుమల్లి సింగారావు, దేవరపల్లి భవానిలు పర్యవేక్షించారు.

నాటిక ప్రదర్శనలకు పారితోషికం అందజేశారు.

ప్రత్తి రైతులను ఆదుకోవాలి

సీపీఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల : పత్తి రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక కామెర వీరాస్వామి భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాల ప్రకటనలు వాస్తవ రూపాన్ని దాల్చడం లేదన్నారు. క్వింటా పత్తికి రూ.7500లు మద్దతు ధరగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు ఎందుకు పాటించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే మద్యం దుకాణాల టెండర్ల విషయంలో నిర్దిష్ట సమయానికి పూర్తిచేయాలని ఉరుకులు పరుగులు పెట్టే పాలకులు, రైతుకు మద్దతు ధర ప్రకటించి అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. దసరా, దీపావళి నాటికే పంటలో మూడు వంతుల పత్తి రైతుల ఇంటికి చేరుతుందని, ప్రభుత్వాలు సీసీఐ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో క్వింటా రూ.5 వేలకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. క్వింటా పత్తికి సుమారు రూ.1500 కూలి రేటు అవుతుందని, తక్కువ ధరకు అమ్మితే ఇక ఎరువులు, పురుగు మందులు పెట్టుబడుల సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు. కాలం కలిసి రాక నాలుగేళ్లుగా రైతులు నష్టాలను చవిచూసి అల్లాడిపోయారన్నారు. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురిసి పత్తి పంట చేతికొచ్చిన సమయానికి పాలకులు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రెండు తెలుగు రాష్ట్రాల రైతాంగాన్ని ఆదుకోవాలని, పరిస్థితి ఇలాగే కొనసాగితే సీపీఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఫిబ్రవరిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, నిజాంపట్నం రెడ్ క్రాస్ చైర్మన్ కాకెపల్లి గౌరీ శంకర్ తెలిపారు.శుక్రవారం నిజాంపట్నం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు కావడానికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, ఫోటో ,ఆధార్ కార్డ్ ఉన్నట్లయితే ఆన్‌లైన్ ద్వారా ఓటుకు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.2021 అక్టోబర్ 31 లోపు డిగ్రీ లేదా డిప్లొమా పొందిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని ఆన్లైన్లో లేదా ఆఫ్లైన్లో ఫార్మ్-18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్‌రావు, సహాధ్యక్షులు అబుల్ మాలిక్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు పి.ఏడుకొండలరావు, మాజీ సైనికో ఉద్యోగి నర్రా నాగభూషణం, ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వర్షపు నీరు నిల్వతో వాహనదారులకు ఇబ్బందులు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మార్కెట్ ప్రాంతాల్లో చినుకు పడితే ప్రదేశం అంతా చిత్తడిగా మారుతుంది. వర్షం నీరు పోయేందుకు డ్రైనేజీలో పారుదల సక్రమంగా లేకపోవటం వలన నీరు రోడ్డు మీదే నిలిచి ఉంటున్నాయి. దీంతో చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలిచి ఆ పరిసర ప్రాంతాలు తటాకాన్ని మరిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ సెంటర్‌లో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకొని ఆ మార్గంలో నీరు నిలవకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చీరాల : తెలుగు ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలని చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి,వైఎస్సార్‌సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. విజయదశమి పండుగ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగని, నవరాత్రి పండుగ సందర్భంగా, భక్తులు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారనీ,ఇది ధర్మం యొక్క ఆధిపత్యాన్ని చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుందన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో సిరిసంపదలతో తల తుగాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో దసరా పండుగ జరుపుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో దసరా పండుగ జరుపుకోవాలని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దుర్గ మాత ఆశీర్వదించాలని అన్నారు. దుర్గా మాత ఆశీస్సులతో చీరాల నియోజవర్గాన్ని అభివృద్ధిపథంలో నడుపుతానని చీరాల నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో దసరా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బాపట్ల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు. చేదు పై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపు కునే పండుగ విజయదశమి అన్నారు. విజయ దశమి పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలని సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ప్రజలందరూ వర్ధిల్లాలి అని నరేంద్ర వర్మ అకాంక్షించారు.

పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజలందరికీ పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయోత్సవమే ఈ దసరా అన్నారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు,సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా, భవిష్యత్తులో దేశానికి తలమానకంగా నిలుస్తుందన్నారు. దసరా అందరి జీవితాల్లో మార్పు తీసుకురావాలని, ప్రభుత్వం నిత్యం విజయాలతో అగ్రభాగాన నిలవాలన్నారు.

మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని శ్రీ చక్ర సహిత కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ జె వెంకట మురళి శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి విజయం సాధించినట్లుగానే అన్నింటిలోనూ ప్రజలు విజయాల వైపు నడవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో శుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దసరా పండుగను పురస్కరించుకొని మండల వైసీపీ నాయకులు కస్తాల బాలాజీ బేబీ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, మండల ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకుఅభిమానులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

భారత్-జింబాబ్వే సంబంధాలు మరింత బలోపేతం

విజ్ఞాన్స్ యూనివర్సిటీను సందర్శించిన జింబాబ్వే ప్రతినిధులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత్-జింబాబ్వే దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్ రంగం విభాగంలో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని భారతదేశంలో జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమో అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో అకడమియాతో పాటు దౌత్యపరమైన అంశాల గురించి శుక్రవారం ఆమె చర్చించారు. ఈ సందర్భంగా జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమోతో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగ భూషణ్, వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో ఆమె ప్రత్యేక సమావేశమయ్యారు. విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించారు. ఉమ్మడిగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఇరువురి మధ్య భాగస్వామ్యం పటిష్టమవ్వడంతో పాటు విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని స్టెల్లా నొకోమో అన్నారు. దీని ద్వారా విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు.

అనంతరం యూనివర్సిటీలోని రోబోటిక్, త్రీడీ ప్రింటింగ్ ల్యాబ్, అగ్రికల్చర్ ఫామ్ తదితర డిపార్ట్‌మెంట్‌లను సందర్శించారు. యూనివర్సిటీలో ఉన్న 152 మంది జింబాబ్వే విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారికి అందిస్తున్న వసతులపై సంతోషం వ్యక్తం చేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్, అకడమిక్, పరిశోధన, కన్సల్టెన్సీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను అభివృద్ధి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వీటితో పాటు జాయింట్ మాస్టర్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు కూడా కృషి చేయాలని కోరారు.

సింహా కియా కార్ల షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రవేశించిన అతి కొద్ది కాలంలోనే అగ్రగామి సంస్థగా ఎదిగిన కియా మోటార్స్ కొలనుకొండలో ఏర్పాటు చేసిన తమ నూతన షోరూమ్ సింహా కియాను రాష్ట్ర ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్ రెడ్డి, హౌసింగ్ అండ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, శాసనసభ్యులు, కియా కంపెనీ సౌత్ ఇండియా రీజనల్ మేనేజర్ జోంగో ర్యూ, సింహా కియా డైరెక్టర్లు రావెళ్ళ సుబ్బయ్య, రావెళ్ళ సతీష్, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో సింహా కీయా మోటార్స్ షోరూమ్ ప్రారంభం ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందనడానికి నిదర్శనమని, షోరూమ్ అధినేతలను అభినందించారు. కియా సంస్థ తమ వినియోగదారులకు అత్యుత్తమ సేవలనందిస్తూ అత్యంత వేగంగా కార్ల అమ్మకాలలో అగ్రగామి సంస్థగా రూపొందిందని వారి కార్ల ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం అందరికీ గర్వకారణమని తెలిపారు. సింహా కియా డైరెక్టర్ రావెళ్ళ సతీష్ మాట్లాడుతూ 2019లో తమ మొదటి కియా షోరూమ్‌ని విజయవాడలో ప్రారంభించామని, అనంతరం గుంటూరు, భీమవరంలో కూడా షోరూమ్‌లు ఏర్పాటుచేశామన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన సౌకర్యాలను, సేవలను అందించాలని, అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో కొలనుకొండలో విశాలమైన ప్రాంగణంలో షోరూమ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇక్కడ కియా కార్ల పూర్తిశ్రేణి విక్రయాలతోపాటు, అత్యంత అధునాతన పరికరాలతో రోజుకు 50 కార్ల వరకు సర్వీస్ అందించగల విశాలమైన సర్వీస్ సెంటర్ కూడా కలదని తెలిపారు. కార్ల పికప్ అండ్ డ్రాప్ సదుపాయాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, రాష్ట్ర పద్మశాలి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ముగిసిన మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ పోటీలకు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు-సత్యసాయి జిల్లాల మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మెడల్స్ అందజేసి బహుమతులు అందజేశారు. సీనియర్ ఫుట్‌బాల్ పురుషుల ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకలో మారియో ఆర్గనైజ్ ఛైర్మన్ నీలాద్రి, మారియో ఏపీఎఫ్ఏ కమిటీ సభ్యులు చక్రవర్తి, క్రాంతి కుమార్, రాజేష్, సుధాకర్, సత్యారావు సుబ్రమణ్యం, మరియో జి మారియో సీనియర్ ఫుట్ బాల్ కోచ్ సిరాజ్, రవికుమార్, యూహ్ పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వ రంగ సాయి యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక దసరా అని చెప్పారు.అలానే దుర్గ మాత ఆశీస్సులతో శుభాలు కలగాలని అన్నింట విజయాలు సిద్ధించాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ప్రజలకు ముత్తుముల సంజీవ్ రెడ్డి శుక్రవారం విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికి విజయం చేకూరాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవ్‌రెడ్డి ఆకాంక్షించారు.

ప్రజలకు దుర్గమాత ఆశీస్సులు ఉండాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం ప్రజలకు స్థానిక ఎస్సై అనుక్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయ దశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయ దుందుభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరు కుంటూ మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు



విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో అమ్మవారు శుక్రవారం భక్తులకు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు దేవాలయకొచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. భక్తులకు దేవస్థానం పాలకమండలి పంచిపెట్టింది.

అంధులకు జాతీయ పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ కృషి పట్టుదలతో ఉన్నత స్థాయిని అధిరోహించిన పుట్టుకతో అంధులైన ఇరువురికి శ్రీ పబ్బరాజు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మీ స్మారక మానవసేవ జాతీయ పురస్కారం-2024ను జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ ల్యాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న విజ్జేశ్వరపు రాజశేఖర్‌కు, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో సంస్కృత వ్యాకరణంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న జార్ఖండ్‌కు చెందిన దయాల్ సింగ్ పన్వార్‌లు గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని బాలాజీ మండపంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నగదుతో పాటు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు కలెక్టరేట్‌లో తహసీల్దారుగా పని చేసిన పబ్బరాజు వెంకటేశ్వరరావు 1993లో ఉద్యోగ విరమణ అనంతరం అంధులకు విద్యనందించాలన్న లక్ష్యంతో శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితిని స్థాపించి వందలాది అంధులకు విద్యను అందించిన మహనీయులు అని కొనియాడారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దివంగత పబ్బరాజు వెంకటేశ్వరరావు పదవీ విరమణ అనంతరం 25 సంవత్సరాల పాటు అంధ విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆనంగి పూర్ణ చంద్రరావు, ఏఎన్‌యూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, పబ్బరాజు వెంకట రమణమూర్తి, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ దీక్షిత్, పీఎస్ మూర్తి, కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతగా అమ్మవారు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గొట్లగట్టులోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి కి కుంకుమార్చనలు వేడుకగా జరిపించారు. భక్తులు పూజలు చేశారు. ఉభయ దాతలు పాల్గొన్నారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు.

9వ రోజు దసరా వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : దసరా పండగ సందర్భంగా మండలంలోని వివిధగ్రామాల్లో దుర్గామాతను రోజుకోక అలంకరణతో నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మనబ్రోలు చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఐఓ వెలగం శ్రీనివాసరావు పర్య వేక్షణలోను చీర్వానుప్పలపాడులోను ఉప్పు గుండూరులో దిన్నెమీద కనగాల రామకృష్ణ ఆధ్వర్యంలోను, అదే విధంగా యూనియన్ బ్యాంకు వద్ద శిష్టా పాండు రంగయ్య పర్యవేక్షణలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను ప్రత్యేక అలంకర ణతో పూజలు నిర్వహిస్తున్నారు ఈ నేపథ్యంలో శుక్రవారం మహిషాసురమర్దిని అలంకారణలో ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చింది. భక్తులు ఆసక్తికరంగా తిలకించారు. అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

9వ రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి ఉండవల్లి సెంటర్‌లోని అయోధ్య ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అయోధ్య ప్రాంగణం కమిటీ సభ్యులు లింగంశెట్టి కిషోర్ కుమార్, జంగాల వెంకటేష్, శ్రీనివాస శాస్త్రి, పెండ్యాల వెంకట్రావు పాల్గొన్నారు.

వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని పట్టణంలోని శ్రీ కృష్ణ దేవస్థానం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ వరద బాధితులకు ఆలయ కమిటీ సభ్యుల తరుపున తమ వంతు సహకారంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు చెక్కు ద్వారా ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు బైలడుగు బైలడుగు బాల్య, బుడతా మధుసూదన్ రావు, నంద్యాల శ్రీనివాసులు, చల్లా రమేష్, మొరస బాల గురవయ్య, యాలగాని వెంకటేశ్వర్లు, దారం గురవయ్య, బోనేని వేణుగోపాల్, ఇరగనబోయిన రవికాంత్, రంపే గంగయ్య, చల్లా రవికాంత్, చల్లా రాజనరసింహ, కుమ్మరి పాండు, చల్లా బాల నరసింహులు, మర్రిబోయిన చంద్రశేఖర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూ ట్యూబ్ చానెల్ ఓనర్స్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దర్శి : ప్రకాశం జిల్లా యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డు రాఘవ ఫంక్షన్ హాల్లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తూము వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు కోటంశెట్టి హనుమంతరావు,జిల్లా అధ్యక్షులుగా కేవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఎ. రంగస్వామిరెడ్డి, కోశాధికారిగా సోము చౌడారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గా చొప్పరపు నాగేశ్వర రావు,జాయింట్ సెక్రటరీ గా కొలా సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ప్రసన్న కుమార్,ఉప కోశాధికారిగా టి. శ్యామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేమా శివకుమార్, జీ. సురేష్, జే.వెంకట్రావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు జూపల్లి కోటేశ్వర రావు, పుప్పాల పాపారావు పాల్గొన్నారు.

'మెప్మా'లో డిజిటల్ మార్కెటింగ్: భరత్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో డిజిటల్ మార్కెటింగ్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా అమ్మడానికి డిజిటల్ మార్కెటింగ్‌లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టామని అన్నారు. హ్యాండి క్రాఫ్ట్, టెక్స్‌టైల్, జ్యూలరీ, ఫుడ్ ఉత్పత్తులను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ-కామర్స్(ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) వేదిక ద్వారా పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను విక్రయిస్తుందని వివరించారు. తద్వారా సూక్ష్మ, చిన్నతరహా ఉత్పత్తిదారులు సైతం డిజిటల్ విప్లవంలో భాగస్వాములు అవుతారని, తద్వారా వారి ఆదాయ మార్గాలు పెంపొందుతాయని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద మహిళల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు మెప్మా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు గాను ఓఎన్‌డీసీ డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా మెప్మా గడిచిన నెల రోజులలో 1300 పైచీలుకు స్వయం సహాయం సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో అమ్మటానికి సిద్ధం చేయగా 445 ఉత్పత్తులు అమ్మకాలు జరిగాయని అన్నారు. అంతేకాకుండా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో నెలకు రెండు రోజుల పాటు 'మెప్మా బజారు'లను ఏర్పాటు చేసి స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులను చేపడుతున్నామని వెల్లడించారు. డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ విజయ దశమి శుభ కాంక్షలు తెలిపారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

దర్శి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం, జిల్లా ప్రజలకు దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శరన్నవరాత్రుల పూజలు నిర్వహించుకొని పండుగ జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు.

ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : దసరా పండుగ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి పండుగ సందర్భంగా మనలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని కోరారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం : రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు అని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మాట్లాడుతూ విజయాలను అందించే విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరికి మేలు కలగాలని ఆకాంక్షించారు. అధర్మం పై ధర్మం, చెడుపై మంచి సాధించి న విజయంగా విజయదశమి పండుగను భారతీయులందరూ ఎంతో భక్తి శ్రద్ధ,శక్తులతో పది రోజులపాటు దుర్గాదేవిని నియమ,నిష్టలతో పూజించి జరుపుకునే పండుగ దసరా పండుగని విజయదశమి నుండే ప్రజలందరికీ విజయాలు పరంపర కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

మహిషాసురమర్దని అలంకారంలో వల్లూరమ్మ తల్లి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా కొల్లూరు అమ్మ తల్లి ఆలయం విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా వల్లూరమ్మ అమ్మవారు తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు పూలతో ప్రత్యేక అలంకరణలు చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి రమేష్ తెలియజేశారు.

నూతన సూపరింటెండెంట్‌ను సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : ఏరియా వైద్యశాలకు సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్య తలు తీసుకున్న డాక్టర్ ఎస్ కే. ఆదాంను పలువురు నాయకులు, ఎన్జీఓలు శుక్రవారం ఆయన, చాంబర్‌లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో హెచ్ సిజిఎం ఎస్ ఆర్ క్యాన్సర్ సెంటర్ (ఒంగోలు) అసోసియేట్ మేనేజర్ సంద్రపాటి ప్రభాకర్, గిద్దలూరు నియోజక వర్గ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, రీడ్స్ సంస్థ డైరెక్టర్,పారాలీగల్ వాలంటీర్ కత్తి అనోజి రావు, లార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్లూరి ఏలీయా పాల్గొన్నారు.

తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : కృష్ణా -గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుకగా ఇద్దామని మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అధ్యక్షత వహించగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అంతా ఓటరుగా నమోదై మంచి పరిపాలనదక్షత కలిగిన చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలప ర్చాలని కోరారు. 2025 మార్చిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఓటరునమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని ఈ కార్యక్రమం నవంబరు 6వ తేదీ వరకు ఉంటుంది కాబట్టి పార్టీశ్రేణులంతా వారి పరిధిలోని గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఎక్కువ ఓటర్లను నమోదు చేయించటం ద్వారా మంచిఫలితం ఉంటుందన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్ని నిర్వీర్యమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టి సువర్ణ పాల నందించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. జిల్లా పార్టీఅధ్యక్షులు సలగల రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శాశ్విత ఓటరు లిస్ట్ ఉండదు కాబట్టి ప్రతి ఎన్నికకు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఏ అభ్యర్థి ఎక్కువగా ఓటర్లు నమోదు చేయించగలరో ఆ అభ్యర్థి గెలుపు తథ్యమన్నారు. జనరల్ ఎలక్షన్ల డైరెక్ట్ ఓటు వేయటం కాకుండా పోటీలో ఉన్న అందరికి ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు ఎవరికి వేస్తామో వారు గెలుస్తారన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని ఓటరుగా నమోదై మంచి తీర్పునివ్వాలని పట్టభద్రులను కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నిక కాబట్టి ఎక్కువగా ఓటర్లు నమోదు కావాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలంగా ఉందని నిరూపించుకోవటానికి ఇదొక అవకాశమన్నారు. ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, బాపట్ల పరిశీలకులు సాంబిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు తాతా జయప్రకాష్‌నారాయణ, మానం విజేత, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు గొలవల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు, తోట నారాయణరావు, తానికొండ దయాబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన నాయకురాలు గుంటుపల్లి తులసీకుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : విజయ దశమి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి పండుగ భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ అని, నవరాత్రి పండుగ సందర్భంగా, భక్తులు అమ్మ దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారనీ, ఇది ధర్మం యొక్క ఆధిపత్యాన్ని చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుందనీ, విజయ దశమి పండుగ సందర్భంగా ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో తుల తూగాలని మంత్రి ఆకాంక్షించారు.

గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- పద్మశాలి గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఆర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పద్మశాలియ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ రాచాబత్తుని శ్రీనివాసరావు కోరారు. ప్రస్తుతం గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్ల నమోదు కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ అవకాశమిచ్చిందన్నారు. 2021 అక్టోబర్ 31 లోపు డిగ్రీ లేదా డిప్లొమా పొందిన వారందరూ ఓటర్లుగా నవంబరు 6 తేదీ లోపు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌ల్లో నమోదు చేసుకోవచ్చన్నారు. రేపల్లె పట్టణ, మండల నియోజకవర్గంలో డిగ్రీ లేదా డిప్లమో పూర్తయిన ఓటు నమోదు చేసుకోవాలని నియోజవర్గ గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆడపిల్లను చదివిద్దాం

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి ఆడబిడ్డను చదివించి విద్యాబుద్ధులు నేర్పాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సిహెచ్ సుజాత అన్నారు. మండలంలోని జాగర్లమూడిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం, సందర్భంగా గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణించగలుగుతున్నారని అన్నారు. బాలికలు విద్యార్థి దశలోనే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కే సుజాతమ్మ పి సునీత, కోటమ్మ,బి మరియమ్మ బాలికలు పాల్గొన్నారు.

విజయదశమి అందరికీ విజయం చేకూర్చాలి

- ఎస్పీ తుషార్‌డూడి



విశాలాంధ్ర - బాపట్ల : విజయాలకు చిహ్నమైన విజయదశమి అన్ని రంగాల్లో అందరికి విజయం చేకూరాలని సుఖ సంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్పీ తుషార్‌డూడి ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా ప్రజలందరికీ పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా ఎస్పీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్‌లతో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకొని నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

కనకదుర్గ ఆలయంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని విజయపురిసౌత్‌లోని మెయిన్ బజార్, సి టైపులోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం భక్తులకు అమ్మవారు మహిషాశుర మర్దినీ దేవిగా దర్శనమిచ్చారు.

ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

డీఎస్సీ ఉచిత కోచింగ్, భోజన వసతి

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి ఎన్ లక్ష్మా నాయక్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ నిమిత్తం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మూడు నెలల పాటు ఉచిత కోచింగ్, భోజన వసతి సౌకర్యం కల్పించబడునని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి ఎన్ లక్ష్మా నాయక్ తెలిపారు. అభ్యర్థులు ఈనెల 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఎస్‌జిటి అభ్యర్థులు ఇంటర్మీడియట్, డీఈడీ, టెట్ అర్హత కలిగి, స్కూల్ అసిస్టెంట్లకు డిగ్రీ, బిఈడీ, టెట్ అర్హత కలిగి ఉండాలని, వార్షికాదాయం రూ. 2.5 లక్షలు లోపు ఉన్న విద్యార్థులు అర్హులని తెలిపారు. కావున అర్హత ఉన్న అభ్యర్థులు జ్ఞాన భూమి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

మున్నంగిలో నయనానందంగా కూచిపూడి నృత్యాలు

విశాలాంధ్ర-తెనాలి : కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం తెనాలికి చెందిన నర్తనశాల నృత్య అకాడమి వారిచే ప్రదర్శించిన కూచిపూడి సాంప్రదాయ నృత్యాలు, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆనందడోలికలలో ముంచెత్తాయి. రాత్రి 12 గంటల వరకు 30 మంది బాలికలు, నృత్య గురువు ప్రజ్ఞలు నాట్య ప్రదర్శనలను రసవత్తరంగా ప్రదర్శించారు. నాట్య గురువు ప్రజ్ఞ చేసిన "మహిషాసుర మర్దిని" "శివస్తుతి" నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. బాలలు ప్రదర్శించిన వినాయకకేతం, బ్రహ్మాంజలి, బ్రోచేవారెవరురా, తిల్లానా, విన్నపాలు వినవలె వంటి నృత్యాలు, సుగాలి, కోయ, జానపద నృత్యాలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా దర్శకుడు, నటుడు వంగా లక్ష్మారెడ్డి ప్రదర్శనల ఔన్నత్యాన్ని ప్రశంసించారు.

నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు టి.సతీష్ శాస్త్రి, నటి దర్శకురాలు ప్రజ్ఞను శాలువాతో, పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. బాలికలకు సతీష్‌శాస్త్రి కుటుంబ సభ్యులు బహుమతులు అందజేశారు. గ్రామ మహిళా సంఘం ప్రత్యేకంగా సత్కరించారు.

యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో తోపుడు బండి సాయం



విశాలాంధ్ర-తెనాలి : గత 32 సంవత్సరాల నుండి తెనాలి మార్కెట్ ఏరియాలో ముఠాపని చేసుకుంటూ జీవిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై హార్ట్ ఆపరేషన్ చేయించుకుని ఇబ్బందిపడుతున్న తెనాలి పట్టణానికి చెందిన 70 సంవత్సరాలు వయసు కలిగిన తెనాలి ఇస్సాక్‌కు గురువారం తెనాలికి చెందిన యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో తోపుడుబండి సహాయం చేశారు. ఐదు సంవత్సరాల నుండి కుటుంబం గడవడానికి ఇబ్బంది పడుతున్న ఇస్సాక్ బ్రతుకుతెరువు కోసం యంగ్ జనరేషన్ టీమ్‌ను సంప్రదించగా కూరగాయల వ్యాపారం పెట్టించేందుకు ఈ తోపుడు బండిని సహాయం చేసినట్లు తెలిపారు. టీమ్ అధ్యక్షుడు షేక్ సాదిక్ మాట్లాడుతూ ఎవరికైనా ఇబ్బందులు కలిగి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మా టీమ్ తోడుండి సహాయం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాది హరిదాసు గౌరిశంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

భూషయ్య కుటుంబానికి రూ.5 లక్షలు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె నియోజకవర్గం నగరం మండలం దాసరిపాలెంలో ఇటీవల అధికార పార్టీ నేతలు దాడిలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త భూషయ్య కుటుంబానికి మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తరుపున రూ 5 లక్షలు చెక్కును శుక్రవారం అందజేశారు. పార్టీ కార్యకర్తలకు వైసీపీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున తెలిపారు. ఆయ వెంట రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ వైస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

మద్యం దుకాణాలకు 333 దరఖాస్తులు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 23 మద్యం దుకాణాలకు 333 దరఖాస్తులు వచ్చినట్లు అద్దంకి ఎక్సైజ్ సీఐ ఏ .భవాని తెలిపారు. అద్దంకి పట్టణం ఐదు దుకాణాలకు గాను 81. అద్దంకి రూరల్ 2 దుకాణాలకు గాను 16, బల్లికురవ 4 దుకాణాలకు గాను 49, కొరిసపాడు 4 దుకాణాలకు గాను 69, పంగులూరు మూడు దుకా ణాలకు గాను 67, సంతమాగులూరు 5 దుకాణాలకు గాను 51 దరఖాస్తులు శుక్రవారం నాటికి వచ్చినట్లు సిఐ తెలిపారు. కొరిసపాడు, జె, పంగులూరు దుకాణాలకు ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జె, పంగులూరు 102 వ షాపుకు అత్యధికంగా 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మద్యం దుకాణాలకు సంబంధించి ఈ నెల 14న బాపట్లలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపం నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీయడం జరుగుతుందని సిఐ భవాని వెల్లడించారు.